GOVT. OF INDIA RECOGNISED THREE STAR EXPORT HOUSE

Coastal Corporation Limited
(CIN:L63040AP1981PLC003047)

**Regd. Off.** : Coastal One, Plot No. 1, Balaji Nagar, 3rd & 4th Floor, D.No.8-1-5/4, Siripuram, Visakhapatnam - 530 003, Andhra Pradesh, India
**GSTIN** : 37AACCC6045J1ZL
**Phone** : 0891-2567118, **Website**: www.coastalcorp.co.in
**Email** : info@coastalcorp.co.in, secretarialdept@coastalcorp.co.in

**Unit I** : Survey No. 173/2 Marikavalasa Village, Madhurawada, Visakhapatnam.
**Unit II** : Survey No. 87, P.Dharmavaram Village, S Rayavaram Mandalam, Yelamanchili, Visakhapatnam.
**Unit III** : Plot No: D7&8, Survey No. 208, 209 Ponnada Village, Kakinada SEZ East Godavari.

**04.08.2026**

| | |
|---|---|
| ***To***<br>***The Assistant General Manager***<br>***Department of Corporate Services***<br>***Bombay Stock Exchange Limited***<br>***P.J. Towers, Dalal Street,***<br>***Mumbai-400 001***<br>***Maharashtra, India*** | ***To***<br>***The Assistant General Manager***<br>***Listing Compliance***<br>***National Stock Exchange of India Limited (NSE)***<br>***Exchange Plaza, Bandra Kurla Complex,***<br>***Bandra East, Mumbai - 400051*** |

Sir,

**Sub:** Newspaper Cuttings of Unaudited Financial Results for the quarter ended 30.06.2026.

**Ref: Scrip Code: 501831, Scrip ID: COASTCORP.**

***

Pursuant to Regulation 30 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, please find enclosed copies of newspaper publications of the Un-audited Financial Results for the quarter ended June 30, 2026 published in Business Standard (English) and Andhra Prabha (Telugu).

Please take the same on record.
This is for your information and records.

Thanking you Sir,
Yours faithfully,
**For Coastal Corporation Limited**

Swaroopa Meruva Digitally signed by Swaroopa Meruva

**Swaroopa Meruva**
**Company Secretary and Compliance Officer**
**Enclosed: as above**



# రోడ్లు, భవనాల పనులకు ఫాస్ట్‌ట్రాక్ టెండర్లు

- 45 రోజుల్లో పనులు ప్రారంభం..
- ఏఐ, డ్రోన్లతో పర్యవేక్షణ

**అమరావతి, ఆంధ్రప్రభ:** రోడ్లు, భవనాల పనులను వేగంగా ప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి రోడ్లు-భవనాల శాఖ ఫాస్ట్‌ట్రాక్ టెండర్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఈ నెల నుంచి అమలవుతున్న కొత్త విధానంతో టెండర్ ప్రక్రియలో జాప్యాన్ని తగ్గించి, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి వరకు టెండర్ ప్రక్రియ పూర్తవడానికి మూడు నుంచి నాలుగు నెలల సమయం పట్టేది. ఒకే బిడ్ వచ్చినప్పుడు టెండర్‌ను రద్దు చేసి మళ్లీ పిలవాల్సి వచ్చేది. అయితే కొత్త విధానంలో ఒకే బిడ్ వచ్చినా నిబంధనలకు అనుగుణంగా ఆమోదించి, 45 రోజుల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటారు. అలాగే ఫైళ్ల ఆమోద ప్రక్రియను కూడా వేగవంతం చేశారు. సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఎస్ఈ), చీఫ్ ఇంజినీర్ (సీఈ) స్థాయిలో త్వరితగతిన అనుమతులు మంజూరు చేయనున్నారు. పనుల పురోగతిని డ్రోన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), జీఐఎస్ సాంకేతికతతో రియల్‌టైమ్‌లో పర్యవేక్షించనున్నారు.

**పారదర్శకతకు ప్రాధాన్యం..**

కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపుల్లో జాప్యం లేకుండా ఆన్‌లైన్ బిల్ ట్రాకింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. నిబంధనల ప్రకారం రెండు నుంచి మూడు నెలల్లో బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో టెండర్ల రీ-కాల్ కారణంగా ఆరు నెలల వరకు పనులు ఆలస్యమయ్యేవని, కొత్త విధానంతో ఆ సమస్య తొలగిపోతుందని అధికారులు చెబుతున్నారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, కల్వర్టులు, చిన్న వంతెనల నిర్మాణ పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇటీవల తుఫాన్లతో దెబ్బతిన్న ప్రాంతాల్లో కూడా ఇదే విధానంలో అత్యవసర పనులు చేపట్టనున్నారు. సుమారు రూ.100 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులను త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పనుల్లో పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి ప్రాజెక్టును ఆన్‌లైన్‌లో ట్రాక్ చేయడంతో పాటు, మూడో పక్ష (థర్డ్ పార్టీ) కన్సల్టెంట్ల ద్వారా నాణ్యత తనిఖీలు నిర్వహించనున్నారు. దీంతో పనులు వేగంగా, నాణ్యంగా పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

## సాయికృష్ణ డెత్ కేసు
# ఐదో రోజు నాగరాజును ప్రశ్నించిన సిట్

- మిగిలిన నిందితులను కస్టడీకి ఇవ్వాలని రిక్వెస్ట్
- ప్రైవేటు పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా

**అమరావతి, ఆంధ్రప్రభ:** రౌడీషీటర్ గాదె సాయికృష్ణ డెత్ కేసులో ప్రధాన నిందితుడు, సస్పెండైన సీఐ నాగరాజును సిట్ అధికారులు ఐదో రోజు కస్టడీలో విచారించారు. విజయవాడ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరుగుతున్న విచారణలో సాయికృష్ణ అదృశ్యం, కస్టోడియల్ మరణం, మృతదేహం మాయం తదితర అంశాలపై ప్రశ్నలు సంధించారు. సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి, హెబియస్ కార్పస్ పిటిషన్, కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో పెయింటింగ్ పనులపై సిట్ ప్రశ్నించగా, నాగరాజు సరైన సమాధానాలు ఇవ్వకుండా సహకరించలేదని సమాచారం. ఈ కేసులో మిగిలిన నిందితులైన కానిస్టేబుళ్లు బాబురావు, సాంబయ్య, అశోక్, జంగం నానిలను కూడా కస్టడీకి ఇవ్వాలని సిట్ కోర్టును కోరింది. ఇదిలా ఉండగా, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు, ఏసీపీ మానసను నిందితులుగా చేర్చాలని దాఖలైన ప్రైవేట్ పిటిషన్‌పై విచారణను కోర్టు మంగళవారానికి వాయిదా వేసింది.

# మద్యం మత్తులో కొడుకును గొడ్డలితో నరికి చంపిన తండ్రి

- నంద్యాల జిల్లాలో ఘటన





**నంద్యాల, ఆంధ్రప్రభ ప్రతినిధి:** నంద్యాల జిల్లా బనగా నిపల్లె నియోజకవర్గంలోని యనకండ్ల గ్రామంలో కుటుంబ కలహాలు విషాదానికి దారి తీశాయి. మద్యం మత్తులో ఉన్న తండ్రి బాల మద్దిలేటి తన కుమారుడు మధుకృష్ణ (43)ను గొడ్డలితో నరికి హత్య చేసిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. డోన్ డీఎస్పీ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం, పలుకూరు సమీపంలోని నాపరాతి గనుల్లో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న మధుకృష్ణకు తండ్రితో తరచూ గొడవలు జరుగుతుండేవి. సోమవారం తెల్లవారుజామున నిద్రిస్తున్న కుమారుడిపై గొడ్డలితో దాడి చేసి హత్య చేశాడు. అనంతరం భార్యపై కూడా దాడి చేసేందుకు ప్రయత్నించగా ఆమె కేకలు వేయడంతో స్థానికులు రావడంతో నిందితుడు పరారయ్యాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానిపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# చిన్నారిపై లైంగిక దాడి పీఈటీపై పోక్సో కేసు

**ఒంగోలు సిటీ, ఆంధ్రప్రభ:** ఒంగోలు సంతపేటలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న చిన్నారిపై అదే పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పీఈటీ) లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో ఒంగోలు టూ టౌన్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొద్ది రోజులుగా పాఠశాలకు వెళ్లేందుకు చిన్నారి భయపడుతుండటంతో తల్లిదండ్రులు ఆరా తీశారు. దీంతో పీఈటీ తనను వేధిస్తున్నట్లు చిన్నారి వెల్లడించింది. అనంతరం తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని సంప్రదించినప్పటికీ సరైన స్పందన రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రాథమిక విచారణలో ఆరోపణలకు ఆధారాలు లభించడంతో నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఒంగోలు టూ టౌన్ సీఐ తెలిపారు.

# 65కు చేరిన కోవిడ్ కేసులు

**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్రంలో కోవిడ్ కేసుల సంఖ్య 65 కు చేరింది. సోమవారం నాలుగు కేసులు నమోదయ్యాయి. అనంతపురంలో రెండు, విశాఖపట్నం, బాపట్లలో చెరో కేసు పాజిటివ్‌గా నిర్ధారణయింది. ఇప్పటిదాకా 10 మంది ఆసుపత్రుల్లో, ఇళ్లవద్ద 14 మంది చికిత్స పొందుతున్నారు. కాగా 37 మంది కోలుకొని డిశ్చార్జి అయ్యారు. ఇప్పటిదాకా కోవిడ్‌తో నలుగురు మృత్యువాతపడిన విషయం తెలిసిందే.

# ఐటీఐల ప్రక్షాళనకు అడుగులు

- 25 జిల్లాల కన్వీనర్లకు షోకాజ్ నోటీసులు
- ఐదురోజుల్లో వివరణ ఇవ్వాలంటూ ఆదేశం
- పరీక్షల్లో మాల్ ప్రాక్టీసెస్‌పై విచారణాధికారుల నియామకం
- చర్యలు చేపట్టిన రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన సంచాలకులు
- ఆంధ్రప్రభ వరుస కథనాలకు స్పందన




**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్రంలో ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధికి మూలస్తంభాలైన పారిశ్రామిక శిక్షణ సంస్థలు (ఐటీఐ) అప్రతిష్టపాలవుతున్నాయి. కళాశాలల యాజమాన్యం, ప్రిన్సిపాళ్లు, కన్వీనర్ల నిర్వాకంతో ఐటీఐల లక్ష్యం నీరుగారుతోంది. కళాశాలల నిర్వహణలో జరుగుతున్న అక్రమాలు, అధికారుల ప్రమేయంపై ఆంధ్రప్రభలో జూలై 31న ప్రైవేటు ఐటీఐల దోపిడీ..ఉత్తుత్తి శిక్షణ, ఈనెల 1న ఒక్కో కాలేజీ నుంచి రూ. లక్ష వసూలు శీర్షికలతో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. దీనిపై రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన, శిక్షణ సంచాలకులు స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా 25 జిల్లాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల పరిధిలోని జిల్లా కన్వీనర్లు, జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాళ్లు, కళాశాల ప్రిన్సిపాళ్లకు మెమోలు జారీ చేశారు. పర్యవేక్షణ సమయంలో ఒక్కో ఐటీఐ నుంచి రూ.వేల వసూలు చేయడం, పరీక్షల సమయంలో మాల్ ప్రాక్టీస్‌ను ప్రోత్సహించడం వంటి అంశాలపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ మెమోలు జారీ చేశారు.

**ఐదు రోజుల్లో వివరణ ఇవ్వాలి**

సంబంధిత జిల్లా కన్వీనర్లు, ప్రిన్సిపాళ్లు అందరూ తక్షణమే స్పందించాలని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన డైరెక్టర్ జి. గణేశ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. మెమో అందిన ఐదు రోజుల్లోగా సమగ్ర వివరణతో నేరుగా డైరెక్టరేట్ కార్యాలయానికి సమర్పించాలని పేర్కొన్నారు. ఏ ఒక్క అధికారి ఆలస్యం చేసినా కఠిన చర్యలు తప్పవని అందులో హెచ్చరించారు.

**పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌పై విచారణాధికారుల నియామకం**

గత ఏడాది జూలైలో కొన్ని ఐటీఐల్లో నిర్వహించిన ఏఐటీటీ పరీక్షల సమయంలో చోటుచేసుకున్న మాల్ ప్రాక్టీస్‌పై విచారణకు ప్రత్యేక అధికారులను నియమించారు. వీటిపై అప్పట్లో న్యూఢిల్లీకి చెందిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ (డీజీటీ) కార్యాలయానికి మెయిల్ రూపంలో అధిక సంఖ్యలో ఫిర్యాదులు వెళ్లాయి. దీనిపై డీజీటీ స్పందించింది. విజయవాడలోని సంబంధిత పరీక్షా కేంద్రాల పరిశీలకులందరికీ, చీఫ్ సూపరింటెండెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయగా, విజయవాడకు చెందిన నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన,శిక్షణ కార్యాలయం డైరెక్టర్ జి. బాలసుబ్రహ్మణ్యం చర్యలు చేపట్టారు. విచారణ నిమిత్తం గుంటూరు ఆర్‌డీడీ డి. నాగవర్ధ రాజు, విజయవాడ డీఎస్ఐటీ కార్యాలయానికి చెందిన డిప్యూటీ డైరెక్టర్ (ట్రైనింగ్) బి. తులసిలను ప్రత్యేక అధికారులుగా నియమించారు.ఇద్దరు సభ్యులతో కూడిన ఈ బృందం ఐటీఐలను సందర్శించి తగిన ఆధారాలతో 3 రోజుల్లోగా నివేదికను సమర్పించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

# ఆక్సిజన్ వినియోగంపై లెక్కలు తేల్చాలి

- ఆసుపత్రుల్లో ప్రాణవాయువు సరఫరా, వినియోగంపై అధ్యయన కమిటీ
- వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టీకరణ



**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల్లో ఆక్సిజన్ వినియోగంపై లెక్కలు తేల్చాలని వైద్యారోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ప్రాణవాయువు సరఫరాకు రూ.105 కోట్లతో నిర్మితమై నిరుపయోగంగా మారిన పీఎస్ఏ (ప్రెషర్ స్వింగ్ అడ్సార్ప్షన్) ప్లాంట్లు, ఎల్ఎంఓ (లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్) కొనుగోళ్ల విషయాలపై సోమవారం మంగళగిరి వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఎల్ఎంఓ కొనుగోళ్లలో వాస్తవ డిమాండ్, సరఫరాపై రెండు వారాల్లో సమగ్రంగా ఆడిట్ నిర్వహించి, లోపాల గుర్తింపు, సవరణ చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఈమేరకు ఎనిమిది ప్రభుత్వాసుపత్రుల్లో రెండు నెలలు అమలుచేసి అక్టోబరు 15 లోగా సమగ్ర నివేదికను సమర్పించాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు. ఆక్సిజన్ కొనుగోలు ఖర్చును వీలైనంత వరకు కోవిడ్ -19 మునుపటి స్థితికి తీసుకురావాలని స్పష్టంచేశారు.

**భారీగా పెరిగిన ఆక్సిజన్ కొనుగోలు వ్యయం**

కోవిడ్-19 తీవ్రంగా ఉన్న 2020-21, 2021-22 సంవత్సరాల్లో రూ.95.43 కోట్ల మేరకు బోధనాసుపత్రుల్లో ఏల్ఎంఓ కొనుగోలు చేశారు. కోవిడ్-19కు ముందు 2016-20 మధ్య కాలంలో (నాలుగేళ్లు) రూ.60.51 కోట్ల మేరకు వ్యయం చేశారు. కొవిడ్ అనంతరం 2022-26 మధ్య కాలంలో ఎల్ఎంఓ వ్యయం రూ.180.82 కోట్లకు చేరిన విషయాన్ని మంత్రి గుర్తించారు. కొనుగోలు వ్యయాన్ని తగ్గించే దిశగా అవకాశాలను పరిశీలించాలని మంత్రి ఆదేశించారు. ఆసుపత్రుల్లో ఎల్ఎంఓ నిల్వ, సరఫరాల్లో ఆక్సిజన్ లీక్ వృథాను తగ్గించేందుకు పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటుచేసేలా ఆసుపత్రులకు ఆదేశాలివ్వాలని మంత్రి అధికారులకు సూచించారు. వార్డులు, ఐసియులో ఆక్సిజన్ సరఫరా, వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని రికార్డు చేయాలని స్పష్టం చేశారు. డీఎంఈ పరిధిలో 62 ఆసుపత్రుల్లో, సెకండరీ హెల్త్ పరిధిలో 100 (మొత్తం 162 ) పీఎస్ఏ ప్లాంట్లను పూర్తిస్థాయిలో వినియోగించవచ్చా?లేదా? అనే అంశంపై నివేదిక తెప్పించాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి వీరపాండియన్, డీఎంఈ డాక్టర్ విష్ణువర్ధన్, ఏడీఎంఈ డాక్టర్ రాధికారెడ్డి, డీఎంఈ జాయింట్ డైరెక్టర్ గణపతిరావు, డీఎస్ఎచ్ జాయింట్ కమిషనర్ డాక్టర్ సుజాత, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆధిపత్య పోరుకు ఫుల్‌స్టాప్!

- ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే కొలికపూడి మధ్య సయోధ్య..!
- తిరువూరు రాజకీయాల్లో మారిన సమీకరణాలు
- ఎమ్మెల్యే వాట్సాప్ స్టేటస్‌లతో మారిన రాజకీయ సంకేతాలు
- తిరువూరు అభివృద్ధికి ఇద్దరు నేతలు కలిసి పనిచేస్తారనే ఆశాభావం





**ఎన్టీఆర్, ఆంధ్రప్రభ బ్యూరో:** తిరువూరు తెలుగుదేశం పార్టీలో గత కొంతకాలంగా కొనసాగుతున్న ఆధిపత్య పోరుకు ముగింపు పలుకుతున్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), తిరువూరు ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు మధ్య నెలకొన్నట్లు ప్రచారంలో ఉన్న విభేదాలకు తెరపడినట్లు తాజా రాజకీయ పరిణామాలు సూచిస్తున్నాయి. ఎమ్మెల్యే కొలికపూడి వరుసగా పెట్టిన వాట్సాప్ స్టేటస్‌లు, ఎంపీ చిన్ని చేసిన వ్యాఖ్యలు తిరువూరు రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీశాయి...

**ఎన్నికల వరకు.. ఓకే తర్వాతే...**

ఎన్నికల ముందు నుంచి గెలుపు వరకు కలిసి పని చేసిన ఈ ఇద్దరు నాయకుల మధ్య అనంతరం విభేదాలు తలెత్తినట్లు ప్రచారం జరిగింది. పార్టీ కార్యక్రమాల్లో ఇద్దరూ కలిసి కనిపించకపోవడం, ఫ్లెక్సీల్లో ఎంపీ ఫొటోలు లేకపోవడం, కార్యకలాపాలు వేర్వేరుగా సాగడం వంటి పరిణామాలతో తిరువూరు టీడీపీ రెండు వర్గాలుగా విడిపోయిందనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగింది. ఈ పరిస్థితి నియోజకవర్గ అభివృద్ధిపైనా ప్రభావం చూపుతోందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

**వరుస ట్వీట్లు...**

అయితే ఇటీవల నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు షేక్ హుస్సేన్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కొలికపూడి, ఎంపీ చిన్ని, షేక్ హుస్సేన్ కలిసి ఆప్యాయంగా ఉన్న ఫొటోను ఎమ్మెల్యే తన వాట్సాప్ స్టేటస్‌గా ఉంచడం చర్చనీయాంశమైంది. అనంతరం ఎంపీ కేశినేని చిన్ని జన్మదినం సందర్భంగా కూడా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ స్టేటస్ పెట్టడం సయోధ్యకు బలమైన సంకేతంగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.ఈ పరిణామాలపై స్పందించిన ఎంపీ కేశినేని చిన్ని, తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు.

తిరువూరు అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుతో కలిసి సమన్వయంతో పని చేస్తామని, కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉమ్మడిగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

**ఆనందం వ్యక్తం చేస్తున్న శ్రేణులు..**

ఈ పరిణామాలతో తిరువూరు టీడీపీలో నెలకొన్న వర్గ రాజకీయాలకు తెరపడిందనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. ఇద్దరు ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తే నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగం పుంజుకుంటుందనే ఆశాభావాన్ని నాయకులు, కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా రాజకీయాల్లో ఈ సయోధ్య తాజా చర్చగా మారింది.

# ఉద్యోగాల పేరుతో మోసంపై సీఐడీకి ఫిర్యాదు

- చర్యలు చేపట్టిన వైద్యారోగ్యశాఖ
- ఆంధ్రప్రభ కథనానికి స్పందన

**అమరావతి, ఆంధ్రప్రభ:** వైద్యారోగ్యశాఖలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను వంచిస్తున్న సంఘటనలపై ఆ శాఖ చర్యలు చేపట్టింది. ప్రభుత్వ చిహ్నాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముద్రలు, నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం), ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయ చిరునామాతో నకిలీ నియామక ప్రకటనలు, ఇంటర్వ్యూ, అపాయింట్‌మెంట్ ఆర్డర్లు రూపొందించి నిరుద్యోగులను మోసం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.ఆయుష్మాన్ భారత్‌లో స్టాఫ్ నర్సులు, జూనియర్ అసిస్టెంట్, డీఎమ్ ఎల్ టీ, ఫార్మసిస్టు ఉద్యోగాల పేరుతో వందల మంది నిరుద్యోగులను వంచించిన బాగోతం గత నెల 28న వెలుగుచూసింది. శివశంకర్ అనే వ్యక్తి అందరికీ ఇంటర్వ్యూలున్నాయని, మంగళగిరిలోని ఏపీఐఐసీ ప్రధాన కార్యాలయానికి హాజరుకావాలంటూ బురిడీకొట్టించిన సంగతి తెలిసిందే. దీనిపై ఆంధ్రప్రభ ఈనెల 2న ఉద్యోగాల పేరుతో ఘరానా మోసం శీర్షికన కథనాన్ని ప్రచురించింది. ఈ ఉదంతంపై జాతీయ ఆరోగ్య మిషన్ ముఖ్య పరిపాలన అధికారి డి. ప్రకాష్ రావు స్పందించారు. డీజీపీ కార్యాలయంలోని సీఐడీ డైరెక్టర్ జనరల్ రవిశంకర్ అయ్యన్నార్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖలో నియామకాలు ఆంధ్రప్రదేశ్ వైద్య సేవల నియామక మండలి (ఏపీఎంఎస్ఆర్‌బీ), జిల్లాల్లో కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా ఎంపిక కమిటీ (డీఎస్సీ) ద్వారా మాత్రమే జరుగుతాయని అధికారులు స్పష్టం చేశారు. ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు, దరఖాస్తులు, ఇంటర్వ్యూలు, ఫలితాల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో మాత్రమే పరిశీలించాలని సూచించారు.

# మద్యం రవాణా టెండర్ల కేసులో నిందితుల రిమాండ్ పొడిగింపు

**అమరావతి, ఆంధ్రప్రభ:** మద్యం రవాణా టెండర్లలో అక్రమాల కేసు నిందితుల రిమాండ్ ఈనెల 17వ తేదీ వరకు పొడిగిస్తూ విజయవాడ ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వంలో మద్యం పాలసీ రూపకల్పన, అమలులో రూ.3,500 కోట్లు స్కాం జరిగినట్లు నిర్ధారించిన సిట్ మరోవైపు మద్యం రవాణా టెండర్లలో కూడా అక్రమాలు చోటు చేసుకున్నాయని నిగ్గు తెల్చిన విషయం తెలిసిందే . మద్యం స్కాం కేసులో ప్రధాన నిందితుడైన రాజ్ కసిరెడ్డి మద్యం టెండర్ల అక్రమాల కేసులో కూడా నిందితునిగా ఉన్నాడు. రాజ్ కసిరెడ్డితోపాటు ప్రధాన నిందితునిగా గత ప్రభుత్వంలో ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పని చేసిన వాసుదేవరెడ్డి, మరో నిందితులుగా వైసీపీ మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, అతని కుమారుడు కారుమూరి సునీల్ కుమార్‌లు కూడా నిందితులుగా ఉన్నారు. ఈ నలుగురిలో వాసుదేవరెడ్డి, సునీల్, రాజ్ కసిరెడ్డిలను సిట్ ఇటీవల అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే అంతకుముందే లిక్కర్ రవాణా టెండర్ల అక్రమాలలో మనీలాండరింగ్ ఆరోపణలపై కేసు నమోదు చేసిన ఈడీ ఈ ముగ్గురిని అరెస్ట్ చేసింది.

# ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించిన వైసీపీ నేత చింతాడ రవి

- మరో 20 మంది పిటిషన్ దాఖలు

**అమరావతి, ఆంధ్రప్రభ:** తమకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస వైసీపీ ఇన్చార్జ్ చింతాడ రవికుమార్, మరో 20 మంది నాయకులు, కార్యకర్తలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యం తేలేంత వరకు మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టును కోరారు. శ్రీకాకుళం జిల్లా జైలులో ఉన్న మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును పరామర్శించే నిమిత్తం మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్.జగన్ మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా బందోబస్తు విధుల్లో ఉన్న బుర్జ ఎస్ఐ మోజ్జాడ ప్రవల్లికపై దాడికి పాల్పడి విధులకు ఆటకం కలిగించారన్న ఆరోపణలపై ఆముదాలవలస పోలీసులు చింతాడ రవి, ఇతర నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. దీంతో ముందస్తు బెయిల్ కోసం వీరంతా సోమవారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేవలం రాజకీయ కారణాలతో, ప్రతిపక్షపార్టీకి చెందిన స్థానిక నాయకులను, వేధించడానికే ఈ తప్పుడు కేసు బనాయించారని, ఎస్ఐ ప్రవల్లికతో తమకు ముందే పరిచయం ఉందని, రద్దీ దృష్ట్యా ప్రజలకు ఇబ్బంది కలగకుండా కొంచెం పక్కకు తప్పుకోండి అని మర్యాదగా మాత్రమే అడిగాం తప్ప ఎలాంటి గొడవ, దూషణ లేదా భౌతిక దాడి చేయలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఘటనా స్థలంలోని లేని పలువురిపై పోలీసులు తప్పుడు కేసులు పెట్టారని, ఎనిమిదో నిందితునిగా ఉన్న దానేటి రామ్మోహనరావు ప్రాక్టీసింగ్ అడ్వకేట్ అని.. ఆయన ఆ రోజు మధ్యాహ్నం 2 గంటల వరకు ఆమదాలవలస కోర్టు విధుల్లో ఉన్నారని తెలిపారు. తొమ్మిదో నిందితుడు గురుగుబెల్లి తేజేశ్వరరావు తన కుమార్తెను బి.టెక్‌లో చేర్పించడానికి జులై 28నే బయలుదేరి జులై 30న ఢిల్లీ చేరుకున్నారు. 11వ నిందితుడు సురేష్ అనే లైసెన్స్డ్ డాక్యుమెంట్ రైటర్ ఆ రోజంతా ఆమదాలవలస సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ వద్ద పెన్-డౌన్ నిరసన కార్యక్రమంలో ఉన్నారని పేర్కొన్నారు. ఎవరికీ గాయాలు కాకపోయినా హత్యాయత్నంతో పాటు పలు ఇతర తీవ్రమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని తెలిపారు. కాగా స్థానికులమైన తాము దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తామని, కోర్టు విధించే అన్ని షరతులకు కట్టుబడి ఉంటామని పరిగణనలోకి తీసుకుని ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోర్టును అభ్యర్థించారు.



# మినిట్స్‌లో స్పష్టత లేదు ఆర్టీసీ జేఏసీ ఉద్యమం కొనసాగిస్తాం

**అమరావతి, ఆంధ్రప్రభ:** ఆర్టీసీ ఎండీ, ఉన్నతాధికారులతో జరిగిన చర్చలు సానుకూలంగా ఉన్నప్పటికీ, సమావేశ మినిట్స్‌లో స్పష్టత లేకపోవడంతో ఉద్యమాన్ని కొనసాగించాలని నిర్ణయించినట్లు ఆర్టీసీ జేఏసీ కన్వీనర్లు వై. శ్రీనివాసరావు, వలిశెట్టి దామోదరరావు తెలిపారు. సోమవారం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో వివరాలు వెల్లడించారు. జులై 30న జరిగిన జాయింట్ మీటింగ్‌లో 25 డిమాండ్లపై సానుకూల చర్చలు జరిగినప్పటికీ, యాజమాన్యం విడుదల చేసిన మినిట్స్‌లో స్పష్టమైన హామీలు కనిపించలేదన్నారు. దీనిపై తమ అభ్యంతరాలను లేఖ ద్వారా యాజమాన్యానికి తెలియజేసినట్లు చెప్పారు. మూడో దశ ఆందోళనలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 42 వేల మంది ఆర్టీసీ ఉద్యోగుల సంతకాలతో కూడిన వినతిపత్రాలను జిల్లా కలెక్టర్లకు అందజేసి, వాటిని ముఖ్యమంత్రికి పంపాలని కోరినట్లు తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యాజమాన్యం మినిట్స్‌పై స్పష్టత ఇస్తే జేఏసీ సమావేశమై తదుపరి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

# ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో భవిష్యత్ ఇంజనీర్లు వర్క్‌షాప్ ప్రారంభం




**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (ఏపీఎస్‌సీహెచ్ఈ), ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐదు రోజుల వర్క్షాప్ సోమవారం ప్రారంభమైంది. భవిష్యత్ రంగానికి సిద్ధమయ్యే ఇంజనీర్లు సిలబస్‌పై పునఃసమీక్షఅనే అంశంపై జరుగుతున్న ఈసదస్సుకు ఏపీ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. మధుమూర్తి అధ్యక్షత వహించారు. మారుతున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా స్పేస్, డిఫెన్స్, బయో ఇంజనీరింగ్, ఫిజికల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి నూతన నైపుణ్య రంగాలను సిలబస్‌లో చేర్చాలని వర్క్ షాపులో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో వివిధ విశ్వవిద్యాలయాల నిపుణులు, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

# లంచం కేసులో కడప ఎయిర్‌పోర్టు మాజీ ఏజీఎంకు జైలు, జరిమానా

**అమరావతి, ఆంధ్రప్రభ:** లంచం కేసులో కడప విమానాశ్రయ మాజీ ఏజీఎం (ఎయిర్ ట్రాఫిక్)కు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ కర్నూలు సీబీఐ కోర్టు సోమవారం తీర్పు చెప్పింది. కడప విమానాశ్రయంలో అప్పటి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఎయిర్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్), ఇన్‌ఛార్జ్ ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్‌గా పనిచేసిన ముకుందగిరి రంగచారి శ్రీనివాసన్‌ను లంచం కేసులో దోషిగా నిర్ధారించి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 50 వేలు జరిమానా విధించింది. కడప విమానాశ్రయంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఎయిర్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్), ఇన్‌ఛార్జ్ ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో నిందితుడు ప్రభుత్వ ఉద్యోగిగా తన అధికార హోదాను దుర్వినియోగం చేశారని ఆరోపణలు వచ్చాయి.


**కోస్టల్ కార్పొరేషన్ లిమిటెడ్**
సిఐఎన్ :ఎల్63040ఎపి1981పిఎల్‌సి003047
నమోదిత కార్యాలయం: కోస్టల్ ఒన్, ప్లాట్ నెం.1 బాలాజీనగర్, 3వ & 4వ అంతస్తు, డోర్ నెం. 8-1-5/4, సిరిపురం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 530003 ఫోన్ నెం.0891-2567118,
వెబ్‌సైట్: www.coastalcorp.co.in, ఇ-మెయిల్: secterialdept@coastalcorp.co.in

**జూన్ 30, 2026తో ముగిసిన త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆడిట్ చేయని స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు**

ఆడిట్ కమిటీ యొక్క సిఫార్సుల ఆధారంగా జూన్ 30, 2026తో ముగిసిన త్రైమాసికం కొరకు మెస్సర్స్ కోస్టల్ కార్పొరేషన్ లిమిటెడ్ ("కంపెనీ") యొక్క డైరెక్టర్ల బోర్డు వారు సోమవారం 03వ రోజు ఆగస్టు, 2026న జరిగిన తన సమావేశంలో కంపెనీ యొక్క ఆడిట్‌చేయని స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలను ఆమోదించినారు. అవి సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్‌క్లోజర్ ఆవశ్యకతలు) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 యొక్క నిబంధనల మేరకు కంపెనీ యొక్క సంస్థాగత ఆడిటర్లు మెస్సర్స్ బ్రహ్మయ్య & కో వారిచే పరిమిత సమీక్షకు లోబడి ఉన్నవి.
పైన పేర్కొన్న ఆర్థిక ఫలితాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.coastalcorp.co.in లో అందుబాటులో ఉన్నవి.
దిగువ ఇవ్వబడిన క్విక్ రెస్పాన్స్ కోడ్ స్కాన్ చేయుట ద్వారా కూడా మీరు ఫలితాలను చూడవచ్చును.

తేది : 03.08.2026
ప్రదేశం : విశాఖపట్నం

డైరెక్టర్ల బోర్డు తరపున మరియు కొరకు
సం/-
టి.వల్సరాజ్
మేనేజింగ్ డైరెక్టర్

**NOTICE**

ANANDRATHI
INVESTMENT SERVICES

## Fraudulent Use of Anand Rathi Name for Fake Stock Market Group

It has come to the notice of **Anand Rathi Share & Stock Brokers Ltd. (ARSSBL)** that certain unknown individuals/entities are fraudulently misusing the name and logo of **Anand Rathi Investment Services and Anand Rathi International Ventures IFSC Pvt. Ltd.,** as well as the identity of our **Chief Economist, Mr. Sujan Hajra,** to illegally solicit investments from the public.

These fraudsters are contacting investors through messages on various social media platforms and falsely impersonating our officials. They are seeking funds in the name of investments while offering assured/guaranteed returns, **which is strictly prohibited under SEBI regulations.**

The impersonators are using the following WhatsApp group(s) and bank account details, falsely claiming to be associated with the Anand Rathi Group.

| | | |
|---|---|---|
| **WhatsApp Group Details:** | Trend Insights Circle | |
| **Mobile Numbers:** | +66 803947997, +84 869216365, 7001446105 | |
| **Admin Name:** | Kiara Mehta | |
| **Registration Link:** | https://anandrathiin.com/(https://anandrathiin.com/) | |
| **Website:** | anandrathiin.com | |
| **Bank Account Details:** | Bank Name: CENTRAL BANK OF INDIA<br>Bank Type: CURRENT<br>Account Number: 5972848108<br>Account Name:<br>WOODHARBOR INDIAPRIVATE LIMITED<br>IFSC: CBIN0282708<br>Branch: KATRIGUPPA BENGALURU | Bank Name: YES BANK<br>Bank Type: CURRENT<br>Account Number: 118461900002080<br>Account Name: PUNIT ENTERPRISES<br>IFSC: YESB0001184<br>Branch: HAUZ KHAS NEW DELHI |

Public Caution:

- ARSSBL and its group companies have no connection whatsoever with such persons, entities, or bank accounts.
- As per SEBI regulations, no intermediary is permitted to offer assured or guaranteed returns.
- Investors are strongly advised not to remit any funds to any account or individual without proper verification.
- Even if any person claims to be an employee of ARSSBL, please do not trust or engage without verification, as the impersonators are using employee photographs on WhatsApp and other platforms.

ARSSBL reiterates that it does not offer fixed or guaranteed returns via WhatsApp, Telegram, or any similar platforms. Any such communication is false, deceptive, and fraudulent.

For official communication and information, please visit only our official website: www.anandrathi.com.

Any person dealing with such fraudulent entities does so entirely at their own risk. ARSSBL or its group companies shall not be responsible or liable for any loss, damage, or consequence arising therefrom.

By order of
**Anand Rathi Share and Stock Brokers Ltd.**
(SEBI Regt. No. - INZ000170832)

Date: 04/08/2026

---

**TRENT**
LIMITED
A TATA Enterprise

**Corporate Identity No.:** L24240MH1952PLC008951;
**Registered Office:** Bombay House, 24, Homi Mody Street, Mumbai 400 001;
**Corporate Office:** Trent House, G Block, Plot No. C-60, Besides Citi Bank, Bandra Kurla Complex, Bandra East, Mumbai 400 051;
**Tel:** (91-22) 6700 8090; **E-mail:** investor.relations@trent-tata.com;
**Website:** www.trentlimited.com

## NOTICE OF LOSS OF SHARE CERTIFICATE

Notice is hereby given that the certificate for the under mentioned securities of the Company has been lost/misplaced/ and the holder(s) of the said securities/ applicants(s) have applied to the Company for issue of duplicate certificate.

| Name of the Holder | Folio No | Certificate Number(s) | Distinctive Number(s) | | No. of equity shares of ₹ 1/- each |
|---|---|---|---|---|---|
| | | | From | To | |
| Sunil Kumar Adhikari<br>Sangita Adhikari | LKS0005077 | 7674 | 6885991 | 6890790 | 4800 |

Any person who has any claim in respect of the said certificate should lodge such claim with all supporting documents with the Company or its Registrar and Transfer Agents: MUFG Intime India Private Limited, 247 Park, C-101, 1st Floor, L.B.S Marg, Vikhroli (W), Mumbai – 400083. If no valid claim is received within 15 days of publication of this notice, the Company will proceed to issue the duplicate share certificates(s) to the person listed above and no further claim will be entertained from any other person.

**For Trent Limited**
**Krupa Anandpara**
**Company Secretary**
**Membership No. A16536**

Place : Mumbai
Date : 3rd August 2026

---

## PUBLIC NOTICE

Notice is hereby given to the general public that the original Share Certificate No. 23, bearing Distinctive Nos. 221 to 230 (both inclusive), standing in the name of Mr. Abdul Zahid Siddiquee, a member of Blossom Bldg. No. 23 Co-operative Housing Society Ltd., situated at Village More, Nallasopara (East), Taluka Vasai, District Palghar - 401200, has been lost/misplaced.

Mr. Abdul Zahid Siddiquee has applied to the Society for issuance of a duplicate share certificate in respect thereof.

The Society hereby invites any claims or objections in relation to the proposed issuance of the duplicate share certificate. Any person having a claim or objection shall submit the same, along with supporting documents and proof, in writing to the Hon. Secretary of Blossom Bldg. No. 23 Co-operative Housing Society Ltd. **within 14 (fourteen) days** from the date of publication of this notice.

If no claims or objections are received within the aforesaid period, the Society shall proceed to issue the duplicate share certificate in accordance with its bye-laws. Any claims or objections received within the prescribed period shall be dealt with in accordance with the Society's bye-laws.

For and on behalf of
**Blossom Bldg. No. 23 Co-operative Housing Society Ltd.**
Sd/-
Hon. Secretary

**Date : 04.08.2026**
**Place : Mumbai**

---

## PUBLIC NOTICE

Written offers are invited by the trustee of **Dawat E Hadiyah** bearing PTR NO. B-729(MUM), in sealed envelope for outright sale of the following residential flats, owned by the Dawat-E- Hadiyah, on ownership basis, in building called as "Ahmed Tower" situated at 16E Agripada Chawl Street C.S. No. 6/1865, Plot No. 145, Agripada Mumbai - 400011.

| Sr No. | Flat No. | Built Up Area | Floor |
|---|---|---|---|
| 1 | 1203 | 720 | 12 |
| 2 | 1204 | 360 | 12 |
| 3 | 1205 | 420 | 12 |
| 4 | 1303 | 420 | 13 |
| 5 | 1401 | 360 | 14 |
| 6 | 1402 | 720 | 14 |
| 7 | 1403 | 720 | 14 |
| 8 | 1404 | 360 | 14 |
| 9 | 1405 | 420 | 14 |
| 10 | 1602 | 720 | 16 |
| 11 | 1603 | 720 | 16 |
| 12 | 1604 | 360 | 16 |
| 13 | 1605 | 420 | 16 |
| 14 | 1701 | 360 | 17 |
| 15 | 1702 | 720 | 17 |

Intending purchaser/s may make an offer for any one single flat or more flats.
No offer for part sale of flat shall be entertained by the trust.
The said flats are being sold by the trust on **"as-is-where-is basis."**

Intending purchaser/s shall deliver their offers at Dawat-E-Hadiyah, Estate Department, 2nd Floor, Badri Mahal, Dr. D.N. Road, Fort, Mumbai- 400001, along with an earnest money of Rs.10,00,000/- (Rupees Ten Lacs Only) for each flat by a Cheque / Demand Draft / Pay order.
Offer without earnest money shall be out-right rejected.

The sale of the above property shall be subject to prior approval u/s 36(1) of the Maharashtra Public Trust Act, 1950, of the Charity Commissioner, Maharashtra State, Mumbai.

Conditional offers shall not be accepted and the trust reserves the right to accept any offer with or without modification or reject the offer without assigning any reason whatsoever.

**For Dawat E Hadiyah**
**(Authorised Signatory)**

Dated : 03rd August, 2026 Place : Mumbai

---

## Dish TV India Limited

